నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 1 మార్చి 2025
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు 8

## జాతరకి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి



- ఎస్పీ అశోక్ కుమార్
- మల్లాపూర్ కనక సోమేశ్వర స్వామి ఆలయాంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

2లో..

# విద్య వ్యాపారం



- విచ్చల విడిగా దోపిడీ సంస్థలు
- లక్షల్లో ఫీజులు కట్టలేక తల్లిదండ్రుల అవస్థలు
- పట్టింపు లేని ప్రభుత్వాలు..
- సౌకర్యాలు లేక ప్రభుత్వ బడులు
- సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు

ప్రభుత్వ విద్య రానురానూ ప్రజాధారణ కోల్పోతున్నది... మరోపక్క ప్రయివేటు రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు కూడా నేరుగా భాగస్వాములవుతున్న పరిస్థితి నేడు నెలకొంది. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా, అమలుకు నోచుకోవడం లేదు. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రయివేటు బడుల్లేవు ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో మాత్రమే ఉండేవి.. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభ నష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యనందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రయివేటు పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం అప్పట్లో తలెత్త లేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు ఎంతో ప్రతిష్టంగా నడిచేవి. రాజకీయ జోక్యం ఉండేది కాదు. కానీ రానురానూ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు అడుగంటి పోతున్నాయి.

వివరాలు 2లో

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్)

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుకోవాలి

- ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో..

పెద్దపల్లి,ఫిబ్రవరి28(నినాదం) : ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు,జె.అరుణ శ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## పేలిన గాలి మిషన్

- తప్పిన ప్రమాదం

2లో..



## కేసుల సత్వర పరిష్కారానికి అదనపు కోర్టులు

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

**చేవెళ్ల, ఫిబ్రవరి28(నినాదం న్యూస్):** కేసుల సత్వర పరిష్కారానికి అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ సుజాయ్ పాల్ తెలిపారు. శుక్రవారం వర్చువల్ విధానంలో చేవెళ్లలో అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కోర్టు స్థాపనతో కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉందని చెప్పారు. న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో అదనపు కోర్టుల ఏర్పాటుకు హైకోర్టు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. సామ్ కొషి, శ్రీమతి జస్టిస్ మౌషుమీ భట్టాచార్య, జస్టిస్ టి. వినోద్ కుమార్, శ్రీ జస్టిస్ కె. లక్ష్మణ్, శ్జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి , ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి ఎస్. ససిధర్ రెడ్డి, చేవెళ్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, గవర్నమెంటు ప్లీడర్ బక్కరెడ్డి యాదిరెడ్డి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతానికి

# కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయండి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 2న పలు అభివృద్ధి, శంకుస్థాపనల కార్యక్రమాలకు వస్తున్న సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలను తరలించి బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభకు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు నుంచి ప్రజలను తరలించాలని ఆయన కోరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం సమన్వయకర్త సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు, 33 వార్డుల పార్టీ అధ్యక్షులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా రంజాన్ మాసం

# నిర్వహించుకోవాలి



**పెద్దపల్లి, ఫిబ్రవరి28 (నినాదం) :** ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు,జె.అరుణ శ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు.పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,డి.సి.ఎస్. ఓ రాజేందర్,డిపిఓ వీర బుచ్చయ్య, ఏసీపి కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యాపారం

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఫిబ్రవరి28,( నినాదం న్యూస్):** రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రయివేటు పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేనివారు, మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లోనే ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాలకు కూడా ఈ ప్రయివేటు విద్యావ్యాపారం విస్తరించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఏడాదికేడాది చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రయివేటు రంగంలో పెరిగిపోతున్నది. ఇటీవల సాక్షాత్తూ తెలంగాణ సర్కార్ పాఠశాలల విద్యకు సంబంధించిన వివరాలు అసెంబ్లీలో వెల్లడించింది. 2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వబడుల్లో చదివే విద్యార్థులు 30లక్షల 78వేల 109 మంది ఉండగా ప్రయివేటులో 20లక్షల67వేల 597 మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రయివేటు రంగంలో పెరిగిపోయింది. సర్కారు బడులకంటే ప్రయివేటు స్కూల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింత తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రయివేటు బడుల్లో ముప్పైనాలుగు లక్షలకుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ఏడు లక్షలకుపైగా ఎక్కువమంది చేరారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం కూడా అదే పరిస్థితి. ఇలాగే ప్రభుత్వరంగంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ఆ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారిస్తుందో? ఎందుకు ఈ పరిస్థితి? కారకులెవరు? కారణాలేమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, పాలకులకు కానీ తెలియనిది కాదు. 'మధ్యాహ్న భోజనం పెడతాం, పుస్తకాలు ఉచితంగా ఇస్తాం, బోధన ఫ్రీగా చేస్తామంటూ' సకల విధాల ప్రాధేయపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ ప్రయత్నాలు ఫలితాలనివ్వడం లేదు.దానికి కారణం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు పాలకులు సరైన అవగాహన కల్పించకపోవడమే. భరించలేని ఫీజులు ప్రయివేటు రంగంలో కట్టాల్సివస్తున్నా అటువైపే మొగ్గు ఎందుకు చూపుతున్నారో ఇప్పటికైనా సర్కార్ ఆలోచించాలి. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉన్నా, ఆచరణకొచ్చేసరికి అసలు సమస్యలే గుదిబండలా మారుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యం గా పాఠశాలల్లో కనీసవసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. మన రాష్ట్రం వరకు పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంచినీరు, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేక పోవడం ప్రత్యేకంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో కన్పిం చడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యు న్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. 06 నుంచి 14 యేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమాన్ని పదేండ్లలోనే పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయిం చారు. ఆ సంకల్పం కాగితాల్లోనే 'కన్నుమూసింది'. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ సంక్షోభంలోకి నెట్టబడుతుంటే ప్రేక్షక పాత్ర వహించ డం ఏమాత్రం సరికాదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి.

## జాతరకి వచ్చే భక్తులకు ఇబ్బందులు

# లేకుండా ఏర్పాటు చేయాలి

**మల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతరకు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు.



దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ జరిగే మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఎస్పీ వెంట మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు ఉన్నారు.

# పేలిన గాలి మిషన్

## - తప్పిన ప్రమాదం



**కోదాడ/మోతే ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలో రాయిపహాడ్ గ్రామంలో గాలి మిషన్ పేలింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. గాలి మిషన్ యజమాని యాకోబు తెలిపిన వివరాల ప్రకారం... ప్రతిరోజు మాదిరిగానే గురువారం సైతం షాప్ ఓపెన్ చేసి గాలి మిషన్ స్విచ్ ఆన్ చేశానని ఆన్ చేసిన వెంటనే ఒక్కసారిగా మిషన్ పేలిందన్నారు. అప్పటికే షాపు వద్ద పదిమందికి పైగా ఉన్నారని ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. పొట్టకూటి కోసం రోడ్డు పక్కన షాప్ పెట్టుకొని నడుపుతున్నానని గాలి మిషన్ పేల్పోవడంతో జీవనాధారం కోల్పోయానని అన్నారు. ప్రభుత్వ స్పందించి ఆర్థిక సాయం అందించాలని వేడుకున్నారు.

# విరివిగా కోదాడలో లోకల్ బ్రాండ్ వాటర్ బాటిళ్లు




**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
లోకల్ బ్రాండ్ తో వాటర్ బాటిల్ కోదాడలో విరివిగా దొరుకుతున్నాయి. ఏదో ఒక పేరు పెట్టుకుని ఎటువంటి పర్మిషన్లు లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు.ఆ బాటిల్ కు ఐఎస్ఐ ముద్ర కూడా ఉండదు. లోకల్ లోనే తయారు చేసి అమ్మేస్తున్నారు. కంపెనీ బాటిల్ అడిగితే లోకల్ లో తయారుచేసిన బాటిలను కస్టమర్లకు అంటగడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి ఘటన కోదాడ పట్టణంలోని ఓ వైన్స్ షాప్ లో చోటుచేసుకుంది. వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారం. సదరు వినియోగదారుడు మందు తీసుకున్న తర్వాత టాటా వాటర్ బాటిల్ ఇవ్వమని డబ్బులు చెల్లించాడు.. టాటా వాటర్ బాటిల్ కు బదులుగా సేమ్ కలర్ ఉండే లోకల్ తయారీ బాటిలను తీసుకువచ్చి వినియోగదారుడికు వైన్స్ సిబ్బంది ఇచ్చారు. ఇది టాటా వాటర్ కాదు కదా అని సదరు వినియోగదారుడు ప్రశ్నిస్తే సిబ్బంది నిర్వాహకులు పొంతన లేని సమాధానం చెబుతున్నారు అంటూ వినియోగదారుడు ఆరోపించారు. టాటా మాదిరిగానే సేమ్ వాటర్ బాటిల్ ఉండడంతో ఇది లోకల్ తయారీ అని చాలా వరకు వైన్సలో ఇదే లోకల్ తయారీ వాటర్ బాటిలను వినియోగిస్తున్నారని తెలుస్తుంది. వైన్స్ షాపులో మందు బాటిళ్లు తప్ప వేరే ఏ వస్తువు కూడా అమ్మడానికి రూల్స్ లేదు. అయితే కొన్ని వైన్ షాపులు అతి అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ వాటర్ బాటిళ్లు, కూల్ డ్రింక్స్ ఇతరత్రా వస్తువులు అమ్ముతున్నారు. ఎవరైనా అడిగితే మీ అమ్మటం లేదు పక్కన వాళ్ళు షాప్ పెట్టుకుని అమ్ముతున్నారంటూ దాటివేసే ప్రయత్నం చేస్తున్నారు. కంపెనీ బాటిల్ కంటే మార్జిన్ తక్కువగా ఇస్తున్న నేపథ్యంలో యాజమాన్యాల తో పాటు లోకల్ షాపులలో కూడా వీటిని ఎక్కువగా అమ్ముతున్నారని తెలుస్తుంది. ఒక వాటర్ బాటిల్ కంపెనీ నుంచి మార్కెట్లోకి రావడానికి అనేక నిబంధనలు ఉంటాయి. మినరల్ సంబంధించి కెమికల్స్ ను మోతాదులో కలిపి పూర్తిస్థాయిలో పరీక్షల అనంతరం బయటకు రిలీజ్ చేస్తారు. కానీ లోకల్ తయారవుతున్న బాటిలకు ఇటువంటి నిబంధనలు ఏమీ లేకుండా నేరుగా మార్కెట్లోకి రావడం పై పట్టణ ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అన్ని రుగ్మతలకు సైన్స్ ఔషధం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
సమాజంలోని అన్ని రుగ్మతలకు సైన్స్ ఔషధమని, దానిని అందిపుచ్చుకోవడానికి నేటితరం విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ బి. నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం సైన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానురాను కాలంలో అనేక మార్పులు వచ్చినందున విద్యార్థుల శాస్త్రీయ అవగాహనకు పాఠశాల కేంద్రమైంది.భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం, జీవశాస్త్రం , సాంఘిక శాస్త్రం అను వాటిని తాము చదువుతున్నప్పుడు తమ మనసులో కలిగిన మరో కొత్త విషయాలకు విద్యార్థులు తమ సృజన జోడిరచి ప్రదర్శించడం ఎంతో బాగుందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలు ఇంట్లో ఎంతో సాధారణంగా కనిపిస్తారని,వారు తయారుచేసిన కార్యక్రమాలు పరికరాలు, చెప్పే తీరు చూస్తే మాకు ఎంతో సంతోషం కలుగుతుందని విజ్ఞాన ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి. సతీష్ మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించి భవిష్యత్తులో స్పేస్ సెంటర్లో మానవ జీవనానికి అవకాశాలను వెతకడం, మానవ శరీర నిర్మాణం గురించి, పర్యావరణం గురించి, సాంఘిక శాస్త్రానికి సంబంధించి , ప్రాజెక్టుల నిర్మాణం, భూకంపాలు వాటి వెనకాల ఉన్న సూత్రాలు సంభవించే మార్పుల గురించి పిల్లల ఆలోచనలు చెప్పుకోదగ్గరిగా ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ ఇంజనీర్ శివారెడ్డి సురేష్ , ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ ,ప్రిన్సిపల్ శ్వేతా బాన్స్, ఏవో గోపి చంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించే వరకు వరుస తనిఖీలు

## -కలెక్టర్ హనుమంతరావు



**చౌటుప్పల్,ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**
ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే వరకు వరుస తనిఖీలు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి కలెక్టర్ పలు వార్డులను పరిశీలిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలు తక్కువ స్థాయిలో జరుగుతున్నాయని ప్రభుత్వం ఆశించిన స్థాయిలో కాకుండ తక్కువ స్థాయిలో సాధారణ డెలివరీలు అవుతున్నాయన్నారు. ఆసుపత్రిలో ఓపి తదితర సమస్యలు ఉన్నాయన్నారు. ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేసి ఆర్డీవో ద్వారా ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్యపరీక్షలు పూర్తిస్థాయిలో రోగులు సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షల కోసం బయట ప్రైవేట్ వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. వార్డుల పర్యటనలో భాగంగా మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్యలు, ఇంటింటికి చెత్త సేకరిస్తున్నారా లేదా, అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపాలిటీలో పబ్లిక్ టాయిలెట్స్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భగీరథ స్కీముల భాగంగా వాటర్ ట్యాంకులు ఎందుకు నిర్మించలేదని మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లు త్వరగా పూర్తి చేయాలని, బిల్డింగ్ పర్మిషన్ విషయాల్లో తొందరగా అనుమతులు ఇవ్వాలని ప్రతిరోజు ప్రతి వార్డులో శానిటేషన్ తప్పకుండా చేయాలని అందరూ వార్డులో అందుబాటులో ఉండాలని సిబ్బందిని సూచించారు. జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్ నిర్మాణంలో భాగంగా తాము ఉపాధి కోల్పోతున్నామని వీది వ్యాపారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రత్యామ్నాయంగా వేరేచోట ఉపాధి కోల్పోకుండా స్థలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు.

# వసూళ్ల పర్వంపై సూర్య ఆరా

## -డబ్బుకోసం పార్టీ పేరు, తన పేరు వాడుతున్న వారిపై సీరియస్ ?



**మంగపేట, ఫిబ్రవరి 28( నినాదం న్యూస్ ) :** గ్రామాల అభివృద్ధికి దోహదపడే ఇసుక క్వారీల నుండి లబ్ది పొందాలని మండలానికి చెందిన కొంతమంది స్థానిక నేతలు స్వార్థ పూరితంగా చేస్తున్న వసూళ్ల పర్వంపై మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య ఆరా తీసి సదరు నాయకులను తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం. మండలంలోని కొంతమంది చోటా, మోటా నాయకులు కాంగ్రెస్ పార్టీ పేరు, తన పేరు చెప్పి జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న ఇసుక ర్యాంప్ లలో డబ్బులు వసూలు చేస్తున్నారని పార్టీ కార్యకర్తల నుండి అందిన సమాచారం మేరకు సూర్య ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలను కలుసుకుని వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే పలు గ్రామాల ప్రజల నుండి అందిన పిలుపు మేరకు ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో ప్రజలతో సమావేశమైన పలు అంశాలపై చర్చించినట్లు స్థానిక ప్రజలు, కొంత మంది కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్న విషయాలను బట్టి తెలుస్తుంది. ఆయా గ్రామాల ప్రజలతో మమేకమై వారి అభిప్రాయ సేకరణ చేసినట్లు, స్థానిక ప్రజలు చెప్పిన విషయాలను బట్టి ఇసుక ర్యాంప్ లల్లో జరిగే అవకతవకల గురించి తెలుసుకుని అట్టి అంశాలను అదిష్టానానికి, మంత్రి సీతక్కకు తెలియజేసినట్లు తెలుస్తుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇసుక క్వారీలకి సంబంధించి అంతిమంగా గ్రామీణాభివృద్ధి జరిగేలా చూడడమే తన బాధ్యత అని ఆయా గ్రామాల ప్రజలకు దనసరి సూర్య మాటిచ్చినట్లు సమాచారం. ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలంతా ఒక్కటిగా మెలగాలని ఒకే నెంబర్ క్వారిపై ఇద్దరు, ముగ్గురు గ్రూపులుగా ఏర్పడి పోటీతత్వం పోకూడదని, పార్టీలకు అతీతంగా అందరు కలిసి కూర్చుని మాట్లాడుకుని ఏకాభిప్రాయంపైన ఉండి ప్రజలు ఆర్థికంగా ఎదుగుతూ, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఇసుక క్వారీల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారికి స్థానికంగా ఉన్న కొంతమంది అధికారులు, మీడియా వాళ్ళు కూడా సహకరిస్తున్నట్లు తెలిసిందని సూర్య అన్నట్లుగా మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇసుక కాంట్రాక్టర్లు కూడా తమ లాభార్జనే కాకుండా ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా స్థానిక గ్రామాల అభివృద్ధికి సహాయపడాలని తెలపడంతో పాటు ఇసుక ర్యాంపుల వద్దకు, క్వారీల వద్దకు పార్టీ పేరుని గాని, సీతక్క పేరుని గానీ, తన పేరు గాని వాడుకుని తప్పుడు వ్యవహారాలు చేసే వారు ఎవరైనా వస్తే తనకు సమాచారం ఇవ్వమని కోరినట్లు తెలిసింది. పార్టీ పేరు, తన పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని సూర్య హెచ్చరించినట్లు తెలిసింది. ఎవరైనా అలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని కోరినట్లు వినికిడి. పార్టీ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడిన వారికి అధిష్ఠానం చేతిలో శిక్ష తప్పదని, ఈ విషయంలో ఆఖరికి తాను తప్పు చేసినట్లు నిరూపించినా ప్రజావేదికగా శిక్ష అనుభవిస్తా అని సూర్య అన్నట్టుగా స్థానికంగా ఆ పార్టీ వర్గాల్లో విపరీతమైన చర్చ నడుస్తుంది. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకోవడమే గాక పార్టీని, జిల్లా నాయకత్వాన్ని అప్రతిష్ట పాలు చేసిన ఆ నేతలు ఎవరని వారిపై చర్యలు ఉంటాయా వుండవా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ చంద్రకళ

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**



వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ 19వ వార్డులో శుక్రవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకు రాలు, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ లు పరిశీలించారు. ఇటీవల ఆ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి. అనంతరం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ పనులను వారు దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు నాణ్యవంతంగా చేయాలని, వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కొమరం మల్లుకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వార్డు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ లు చెప్పారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మార్చి 5 నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ ల పురోగతిపై శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ సహా ఏ ఒక్కరూ మొబాయిల్ ఫోన్ లోపలికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు బందోబస్తు మధ్య పంపించి పరీక్ష పూర్తి అయిన తర్వాత జవాబు పెపర్లను అంతే జాగ్రత్తగా హైదారాబాద్ కు పంపించాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య పరంగా కనీస మందులు, ఒక మెడికల్ ఆఫీసర్, ఆశా ఏ ఎన్.యం లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఈ సారి 12150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 6457 మంది ఉండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేవారు 5693



మంది ఉన్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే ఇన్విజిపేటర్లకు శిక్షణ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి టివి ల ఏర్పాటు,144 సెక్షన్ అమలు, పరీక్షలు జరుగుచున్నంత సేపు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచటం, తాగు నీటి సౌకర్యం కల్పించాలని, మున్సిపాలిటీ, పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పై మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ (ఇన్చార్జి) సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిపిఒ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎఐసీసీ తెలంగాణ నూతన ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నీలం మధు

## శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నూతన ఇంచార్జ్

**జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ నుంచి రైలు లో హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్ కు వచ్చిన ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... ఏఐసీసీ నూతన ఇన్చార్జి గా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో



యువతకు పెద్ద పీఠ వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.

## శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓ-ఐపీఎల్లో అట్టహాసంగా

# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్పో

**కరీంనగర్ :** కొత్తపల్లి మండలంలోని చింతకుంట ప్రాంతంలో శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓబిఐపీఎల్ చింతకుంట బ్రాంచ్ లో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ వంగల శ్రీనివాస్ (డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్) ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్, రాజ్ కుమార్ ఆచార్య, వైస్ ప్రిన్సిపల్ లీలావతి, సిఓఐపీఎల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, సి ఇన్చార్జ్ జయ వర్ధన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ వంగాల శ్రీనివాస్ (డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్) ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల కరీంనగర్,గారిని శ్రీ చైతన్య సీబీఎస్ఈ సీవో-ఐపీఎల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజకుమార్ ఆచార్య మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మా పాఠశాలలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సైన్స్ లేనిదే ఈ విశ్వం లేదు ఈ విషయంలో అనేక ప్రయోజనాలు నిర్వహించబడ్డాయి ఆ ప్రయోగాలు ఫలితాలను నేటి సమాజం అనుభవిస్తుంది అనేక ఆవిష్కరణల మూలంగా ప్రపంచం ఒక క్రమంగా మారింది వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న దేశాలను ఆకాశ ప్రయాణంలో చుట్టి వస్తున్నాము కంప్యూటరీ కరణ వలన అనేక అంశాలు క్షణంలో పరిష్కారం అవుతున్నాయి ఇంటర్నెట్



వృద్ధి వలన జ్ఞాన సముపార్జనకు మరింతగా అవకాశం ఏర్పడింది జీవశాస్త్రంలో జరిగిన అనేక పరిశోధనలు జరిగాయి ,ఒకప్పుడు సరైన వైద్యం సౌకర్యం లేక అనేకమంది ప్రజలు వ్యాధులతో ఇబ్బందులు పడ్డారు అయినా మానవుల జీవన విధానం వలన కరోనా వైరస్ లాంటివి కూడా గెలిచాము, పెను సవాల్లో విసిరినవి అభివృద్ధి చెందిన అగ్రరాజ్యాలు శవాల దిబ్బలతో అంతులేని ప్రాణనష్టాన్ని చవిచూశాయి చివరికి సైన్సు మాత్రమే ప్రపంచాన్ని కాపాడుతుం దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో కిషన్ రెడ్డి, ఐటోస్సోర్సింగ్ ఇంచార్జ్ రంజిత్, క్యాంపస్ ఇంచార్జ్ నాగేంద్ర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి మేరుసంఘంలో టైలర్స్ డే వేడుకలు



**ధర్మపురి:** ఫిబ్రవరి 28 టైలర్స్ డే సందర్భంగా ధర్మపురి మేరుసంఘంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. టైలర్స్ డే రోజున మేరుకులవృత్తిని చేస్తున్న కొత్తకొండ రాములు, కొత్తకొండ నర్సయ్య,రాపర్తి రాములులను మేరు సంఘకార్యవర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రాపర్తి మహేంధర్, గట్ల శ్రీనివాస్, కొత్తకొండరాజు, రాపర్తిరాజ్ కిరణ్, రామగిరినరేష్ కర్నె అఖిల్ లు పాల్గొన్నారు.

---




శాస్త్రీయ సాంకేతిక విద్యపై పిల్లలకు అవగాహన కల్పించడం వలన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని శ్రీవాణి విద్యాలయం కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస అన్నారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్లో 150 కి పైగా విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టు నమూనాలను పరిశీలించి విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులు సైతం పిల్లల ఇష్టాయిష్టాలను బట్టి శాస్త్ర సాంకేతిక శిక్షణపట్ల ఆసక్తి అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సంగనభట్ల దినేష్, సంతోషి, తోట శంకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. - ధర్మపురి:

# సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అనుసరించాలి

## - కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చున్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. భాష వేషం కట్టుబొట్టు మన సాంప్రదాయాలు మన పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడిగా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ గ్రంధాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా ఉండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరికో కోడి ఇంటికో ఈకలాగా కాంగ్రెస్ పాలన

- హామీ ఇచ్చిన పథకాలను వెంటనే అమలు చేయాలి
- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రజాపాలన
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు



**కోదాడ/అనంతగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
ఊరుకొక కోడి ఇంటికొక ఈ క లాగా కాంగ్రెస్ పాలన ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు.శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ... ప్రజా పాలన పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించటం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికలో ప్రకటించిన పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 మాసాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క వాగ్దానం అమలు జరగలేదని వారు విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కూలీలకు ఆత్మీయ భరోసా ఇలాంటి పథకాలు ప్రకటించి నేటికీ అమలు జరగలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు జరపాలని అన్నారు. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవటం లేదని, కూలీలకు ఉపాధి పథకం వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు . ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు కొండ మడుగుల వెంకటేశ్వర్లు వెంపటి శ్రీను పాల్గొన్నారు

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు

- ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి
- గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్లా ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి28( నినాదం న్యూస్):**
మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన



మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యు సమీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలు ఏర్పాట్లు వేగవంతం చేయాలి :కలెక్టర్



**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ఉన్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

**నిర్దేశిత సమయంలో సీఎంఆర్**
**లక్ష్యం పూర్తి చేయాలి :**
**అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్**

నిర్దేశిత సమయంలో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఘన్పూర్ మండల పరిధిలోని మెసర్స్ లక్ష్మి గణపతి ఇండస్ట్రీస్, బుర్రకాయల గూడెం మెసర్స్ జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి తనిఖీ చేశారు. 2023-24 సీజన్‌కు సంబంధించిన రబీ, 2024-25 ఖరీఫ్ జిఎంఆర్ ( కష్టమ్ మిల్లు రైస్) ను నిర్ణీత సమయ పరిమితిలో పూర్తి చేయాలని స్పష్టంగా సూచించారు. మిల్లర్లను నిరంతర పర్యవేక్షణ చేస్తూ రబీ, ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి, నిర్దేశిత గడువులోపు సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తిచేయాలని సూచించారు. పిఎం శ్రీ, సర్వ శిక్షా అభియాన్ పనులను మార్చి 20వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టిజి డబ్ల్యు ఈ ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం లో విద్యా, టిజి టిజి డబ్ల్యు ఈ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో నిధులు మంజూరు, చేపట్టాల్సిన. పనులపై సమీక్షించారు. ఈ నెల 20వ తేది వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఎంఈఓలు నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, టిజిడబ్ల్యు ఈ ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, ఎంఈఓలు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్ వేడుకలు

**ఖమ్మం, ఫిబ్రవరి28( నినాదం న్యూస్):** ఖమ్మం నగరం పరిధిలోని స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యం.వి.మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్&సెరికల్చర్ , స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్2025 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యం.వి.మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్&సెరికల్చర్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి భారతదేశ అభివృద్ధికి దిక్సూచి కావాలని తెలియజేస్తూ సర్ సి.వి.రామన్ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందించాడు. భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకవెళ్ళి ప్రత్యక్ష అనుభూతిని కల్పించుటకు హార్టికల్చర్& సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ తరుపున సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేసారు. మైక్రో, రైన్ ఇరిగేషన్స్‌ను విద్యార్థులు ప్రదర్శించడం అద్భుతంగా ఉందని జాతీయ, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని పెంచిందని అంటూ శ్రీనగర్ విద్యార్థు లకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించింది. విద్యార్థు లంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసి నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి,



ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోదుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, 2025 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరం "సైన్స్ , ఆవిష్కరణలలో ప్రపం చ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే థీమ్‌ను తీసుకుందని ప్రపంచలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను ఇది సూచిస్తుంది అంటూ సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రూజువుచేయుటకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అం దరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియ జేసారు.స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్ ,సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమ తులను ,సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు హేతుబద్ధమైన ఆలోచనలు కలిగి ఉండాలి

## సైన్స్ ఫలితాలు సామాన్య ప్రజలకు అందాలి: చార్వాక, సైంటిఫిక్ స్టడీ ఫోరం

**భీమాదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి 28,జాతీయ సైన్స్ దినోత్సవం సంద ర్భంగా సైంటిఫిక్ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఏ.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఫౌండర్, ప్రెసిడెంట్ చార్వాక మాట్లాడుతూ, విద్యార్థులు హేతుబద్ధమైన ఆలోచన విధానంతో ఉంటేనే నూతన ఆవిష్కరణలు జరుగుతాయని అన్నారు.మనం నిత్య జీవితంలో ఉదయం లేవ డం నుండి రాత్రి పడుకునే వరకు ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ మనము ఉపయో గించే ఎన్నో వస్తువులు, పరికరాలు సైన్సు సూత్రాలపైన ఆధారపడి తయారు చేసిన వాటినే మనం వాడుతున్నాం. శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణల ఫలితాల కోసం కొన్ని సందర్భాలలో కొన్ని సంవత్సరాలపాటు శ్రమించి వారి వ్యక్తిగత సుఖాలను సైతం త్యాగం చేస్తారు. కొంతమంది శాస్త్ర వేత్తలు తమ జీవితాలను సైతం త్యాగం చేసినవారు న్నారు. సివి రామన్1930వ సంవత్సరంలోనే





భౌతిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నారన్నారు. ఈ ప్రయో గానికి ఫలితంగా నోబెల్ ప్రైజ్‌ను అందుకున్నా రని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మూఢనమ్మ కాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి సమాజం లో మూఢనమ్మకాల నిర్మూలన కోసం చిత్తశు ద్ధితో కృషి చేయాలని నేషనల్ సైన్స్‌డే సంద ర్భంగా ప్రభుత్వం అందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ దొంగ బాబాలు దొంగ స్వామీజీలు మ్యాజిక్ ట్రిక్కు లతో ప్రజలను ఏవిధంగా మోసం చేస్తారో తన మ్యాజిక్ షో ద్వారా చేసి వివరించారు. హారతి కర్పూరంమండించి నోట్లో వేసుకోవడం, ఇసుక నుండి విభూది తీయడం డబ్బులను సృష్టించ డం, మంచినీటిని మండించడం ఇటువంటి మ్యాజిక్ ట్రిక్కులను చేసి అందులో ఉన్న రహ స్యాలను విద్యార్థులకు వివరించారు. విజ్ఞాన శాస్త్రం ఏవిధంగా అభివృద్ధి చెందిందో శాస్త్రవే త్తలు తమ ఫలితాలను సమాజానికి అందిం చడం కోసం ఎటువంటి త్యాగాలు చేశారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, రణధీర్ రెడ్డి సైంటిఫిక్ స్టడీ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు శివాజీ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతోపాటు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహా మృత్యుంజయ హెూమం

**కోదాడ /అనంతగిరి ,ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అమావాస్య సందర్భంగా ప్రతి మాసము నిర్వహించే మహా మృత్యుం జయ హెూమమును శు క్రవారం నిర్వహించారు. సమస్త ప్రజల ఆయురారో గ్యాలు అప మృత్యు దోష నివారణర్థం హెూమం నిర్వహించినట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, నందాచార్యులు ,వెంకటేష్ శర్మ పాల్గొన్నారు.



## ఘనంగా వీరభద్ర స్వామి

# కళ్యాణ మహెూత్సవం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** సూర్యాపేట పట్టణంలోని ఒకటవ వార్డు కుడకుడ లో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని వార్డు ప్రజలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కాసోజు పూర్ణాచారి ప్రధాన కార్యదర్శి కాసోజు శ్రీనివాసచారి ,గౌరవాధ్యక్షులు కొండ గూడూరు సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు కంచర్ల ఆచారి స్వామివారి పల్లకిని వార్డులో ఊరేగించారు. అంతకుముందు పురోహితులు వేదమంత్రాల నడుమ శాస్రోక్తకంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు.



## కొమిరెడ్డి కరంచంద్‌కి

# ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**బోయిని హన్మాండ్లు ముదిరాజ్.. బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ**



**మల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ టికెట్ లు పదవులు కాంగ్రెస్ పార్టీ ఓసిలకే ఇచ్చిందిఅని పార్లమెంట్ పరిధిలో ఒక్క టికెట్ కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించలేదు అని అన్నారు. కోరుట్లలో టికెట్ త్యాగం చేసిన బీసీ నేత కొమిరెడ్డి కరంచంద్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలనీ నిజామాబాద్ పార్లమెంట్ టికెట్ ఓసి వర్గానికి ఇచ్చారనీ అన్నారు. పార్లమెంట్ పరిధిలో,ఏడు అసెంబ్లీ స్థానాలు ఉంటే ఒక్కటి మైనార్టీ కి మిగతా 6 ఓసి సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన మాజీ ఎమ్మెల్యేలలు స్వర్గీయ కొమిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతి కుమారులు సుప్రీం కోర్ట్ అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలనీ బీసీల ఆత్మగౌరవం నిలబడుతుంది అని నిజాంబాద్ పార్లమెంట్ పరిధిలో రాహుల్ గాంధీ ప్రతి పార్లమెంటుకు రెండు బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని గతంలో తెలిపారని తెలంగాణలో బీసీ కులగలన జరిపి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. దానికి కట్టుబడి కులగణన జరిపి బీసీలకు న్యాయం చేస్తున్న సందర్భంలో బీసీలకు ఎమ్మెల్సీ స్థానాలు కల్పించాలిని నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్యే టికెట్లు బీసీలకు ఇవ్వలేదు టికెట్ త్యాగం చేసిన బీసీ నేత అయిన కొమిరెడ్డి కరంచంద్ ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి తెలియపరచి వాస్తవాలు విన్నవించుతామని తెలిపారు.

# కరుణగిరి పుణ్యక్షేత్ర ఉత్సవాలు

**-జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, కోఆర్డినేటర్ శౌరి**



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** రోమన్ కతోలిక మిషన్ ఖమ్మం పీఠాధిపతులు ఆర్సిఎం బిషప్ డిడి డాక్టర్ సగిలి ప్రకాష్ ఆదేశాల మేరకు, జ్యోతిర్మయి జిల్లా డైరెక్టర్, విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కాకమాను రాజు, కరుణగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్లు రెవరెండ్ ఫాదర్స్ మాత్యూ వరప్రసాదరాజు, ఆంతోని రాజ్ సూచనలతో, జిల్లా జ్యోతిర్మయి కోఆర్డినేటర్ శౌరి సారధ్యంలో ఖమ్మంలో జరిగే కరుణగిరి ఉత్సవాలు ఉత్సవాలకు, ఆళ్లపల్లి విచారణ జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, యానిమేటర్ల ఆధ్వర్యంలోని నిర్వహిస్తున్న ట్రాఫిక్ విధులు వెలకట్టలేనివని, జ్యోతిర్మయి డైరెక్టర్ ఫాదర్ కాకమాను రాజు కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, ఆయా గ్రామాల వ్యాప్తంగా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రా మహెూత్సవాలకు క్రైస్తవ భక్తులు, విశ్వాసులు, విశేష జన సందోహం నడుమ తరలిరావడంతో, బైపాస్ రోడ్డు కరుణగిరి వద్ద ట్రాఫిక్ నియమ నిబంధనలతో వాహనాలను, నిర్దేశించిన పలు మార్గాలకు తరలించడం, భక్తులను సక్రమంగా దివ్యబలి పూజాపీఠం ప్రాంతానికి వెళ్లేందుకు మార్గాలను సిద్ధం చేసి పంపడం, పూజకార్యక్రమాలకు ఆటంకంలేని విధులను నిర్వహించడం గర్వకారణమని డైరెక్టర్ మాత్యు వరప్రసాద్, అంతోని రాజు, జ్యోతిర్మయి డైరెక్టర్ కాకమాను రాజు ఫాదర్లు అభినందించారు. మార్చి 01న ఖమ్మంలోని కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహెూత్సవ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ దైవ సందేశకులు, ఆధ్యాత్మిక గురువు, స్వస్థత వరాలు కలిగిన, అనుభవజ్ఞులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఫాదర్ బెన్నీ ప్రసంగం అందిస్తారని తెలిపారు. కరుణామయుడు సర్వమానవాళికీ, మంచి సన్మార్గాలకు, జీవిత సత్యాలను బోధిస్తారని చెప్పారు. క్రైస్తవ భక్తులందరూ, విశ్వాసులు ఆధ్యాత్మికంగా సిద్ధపడి, స్వస్థత ప్రార్థనలో పాల్గొనాలని, ఫిబ్రవరి 27 నుండి మార్చి 02వ తారీకు వరకు, 4 రోజులుగా క్రైస్తవ భక్తులు, విశ్వాసులు, భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున ఉజ్జీవ మహెూత్సవ ఆధ్యాత్మిక సభలో పాల్గొనాలని తెలిపారు. మార్చి5న ప్రారంభమయ్యే విభూది బుధవారం 40 రోజుల కటోరమైన ఉపవాస దీక్షలకు అందరూ సిద్ధపడి ఆధ్యాత్మికతను అలవర్చుకొని, దానధర్మాలను పుణ్యకార్యాలు పేదలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి యానిమేటర్లు సుందర్రావు, ప్రసాద్, యేసురాజు, చిన్నప్ప, పాస్కాలి, శాంతయ్య, మోహన్ రావు, బాబురావు, దేవానందం, బాలస్వామి, యోహాను, ఆంధ్రప్ప, బ్రదర్స్, సిస్టర్స్, గురువులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైనింగ్‌లో రాణిస్తున్న
# ఇన్ఫినిటీ యాజమాన్యానికి అభినందనలు

**భారత దేశంలో కళలకు పుట్టినిల్లు**
**ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భారత దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచేలా చూడాలి**
**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**




నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) : ఫ్యాషన్ డిజైనింగ్ అంటే పెద్ద పెద్ద నగరాలకు చెందినదని అపోహ ఉండేదని ఇన్ఫినిటీ తో ఇందూరుకు తీసుకువచ్చిన యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నగరంలోని శ్రీ లక్ష్మీ కళ్యాణ మండపంలో ఇన్ఫినీటి హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ భారత్ టెక్స్ టైల్ ఎక్స్పో, కాన్సెప్ట్ టు క్రియేషన్ అనే కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థులచే కలశాల చైర్మన్ రత్నాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ నగర మేయర్ నీతూ కిరణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్ అంటే బెంగళూరు, ముంబాయి, ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్ లాంటి నగరాలకి పరిమితమైందని, మన జిల్లాలో కూడా విద్యార్థులను తయారు చేయవచ్చన్న సంకల్పంతో చైర్మన్ రత్నాకర్ ఇన్ఫినిటీ కళాశాల ను ప్రారంభించి 45 దేశాలలో వారి విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్న రత్నాకర్ ను అభినందిస్తున్నమన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ అంటేనే చాలా కాస్లీ గా ఉంటుందని అపోహతో ఉన్నారని, నిజామాబాదులో విద్యార్థులకు తక్కువ ఫీజుతో అందించడం తో చాలామంది విద్యార్థులు హోటల్ మేనేజ్మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చదవడానికి ముందుకొస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, వరంగల్ లో ఉన్న టెక్స్ టైల్ పార్క్ ను ఇన్ఫినిటీ కళాశాల విద్యార్థులచే సందర్శించాలని సూచించారు. ఇన్ఫినిటీ కళాశాల చైర్మన్ రత్నాకర్ మాట్లాడుతూ..ఫ్యాషన్ డిజైనింగ్ లో అవకాశాలకు కొదవలేదన్నారు. మా మీద నమ్మకంతో విద్యార్థులను మా కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటివరకు 45 దేశాలలో మా విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 2016 సంవత్సరంలో కళాశాలను నెలకొల్పామని, ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం లోకి అడుగుడుతున్నమన్నారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా విద్యార్థులు తయారుచేసిన డిజైనింగ్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసలు కురిపించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ నీతూ కిరణ్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గుజ్జేటి నర్సయ్య, బీసీటియు అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, అధ్యాపక బృందం మాధురి అక్షర, శివకుమార్, శశి, సుశీల్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి



**మల్లాపూర్ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై కే.రాజు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రనికి చెందిన ముచ్చుకుర్తి రాజ్ కుమార్ 32.సం గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగినది. వివాహమైన ఎనిమిది నెలలకు తన భార్యతో విడాకులు జరిగిందని. అప్పటి నుండి ఒంటరిగా ఉంటున్నాడని భార్య లేని కారణంగా త్రాగుడుకు బానిసయి శుక్రవారం రోజున మల్లాపూర్ జాతర ఉండగా వెళ్ళివస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదనీ ఆచూకి గురించి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని బంధువుల దగ్గర ఆరా తీయగా రాలేదని తెలపడంతో వెతుకుతున్న క్రమంలో మల్లాపూర్ గ్రామ శివారు ఎల్లమ్మ చెరువు దగ్గర చింత చెట్టుకు త్రాడుతో ఉరివేసుకొని కనపడగా కట్లు విప్పగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య లేని కారణంగా ఒంటరిగా ఉంటూ మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది తనకు తానుగా ఉరి పెట్టుకొనీ మృతి చెందాడని మృతుడి తండ్రి ముచుకుర్తి జనార్ధన్ తండ్రి రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కె రాజు తెలిపారు.

## శాంతి ఐరన్ హార్డ్‌వేర్ షాప్ ప్రారంభించిన మాజీ చైర్మన్ నవీన్ రావు



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శాంతి ఐరన్ హార్డ్వేర్ షాపును మానుకోట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రారంభించారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాద్ అడ్డరోడ్డు మిస్టర్ చాయ్ షాప్ పక్కన ప్రొప్రైటర్ బానోత్ యాకుబ్ శాంతి ఐరన్ హార్డ్వేర్‌షాప్‌ను ప్రారంభించి మాట్లాడారు... నిర్మాణ రంగంలో మరిపెడ మున్సిపాలిటీ దినదిన అభివృద్ధి చెందుతుందని,నేటి యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించడం హర్షించదగ్గ విషయం అన్నారు...ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జరుపుల కాలు నాయక్,అజ్మీరా హరి నాయక్,మునేష్,బానోత్ పాప, కాంగ్రెస్ నాయకులు అలావల ప్రజాపతి,కార్మిక సంఘం నాయకులు కొంగ్రు ఉప్పలయ్య,నిర్మాణ రంగంలో ఉన్న మేస్త్రీలు,ఇంకా తదితరులు పాల్గొన్నారు...

### జర్నలిస్టు రఘు మృతి
# బాధాకరం

**ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలు**
**త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శించనున్న మందకృష్ణ మాదిగ**
**ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు**



**కోదాడ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కొనసాగుతూ అనేకమంది జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన పడిశాల రఘు మృతి బాధాకరమని ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షులు దాసు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రఘు కుటుంబాన్ని వారు పరామర్శించారు.అధైర్య పడవద్దని మీ అందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం దాసు మాట్లాడుతూ...రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారణ వ్యక్తం చేశారని తెలిపారు.రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు త్వరలోనే కోదాడ పట్టణానికి మందకృష్ణ మాదిగ రానున్నట్లుగా ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకటరత్నం పిడమర్తి గాంధీ జిల్లా నాయకులు బొంగరాల మట్టయ్య ,తోటపల్లి నాగరాజు, రవీందర్, నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్, సత్యరాజ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను
# వెలికి తీయడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

**ఎస్ఎఫ్ఐ సభ్యురాలు కామ్రేడ్ సనా ఆయిషా**



**మహాదేవపూర్ ఫిబ్రవరి 28, ( నినాదం న్యూస్ ):** విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని మహదేవపూర్ మండల కమిటీ సభ్యురాలు కామ్రేడ్ సన ఆయిషా అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని మండలంలోని ఆయా పాఠశాలల్లో టాలెంట్ టెస్టులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో టాలెంట్ టెస్టుల్లో పాల్గొని తమ తమ టాలెంటును వెలికి తీసుకోవాలని ఆమె కోరారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందని అలాగే విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

# న్యాయవాదికి ఘనంగా సన్మానం

**మంథని ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** సింగరేణి సంస్థకు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు గా న్యాయవాది చంద్రుపట్ల రమణ కుమార్ రెడ్డి ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ దావఖానలోనే ప్రసవం
# ఏ విధంగా చూడాలి

**అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి: డాక్టర్ రవి**



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి వైద్య సిబ్బందితో నెల వారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి నెల గర్భిణీలు ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయే విధంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని,ప్రతి బుధవారం, శనివారలాలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు.అదే విధంగా టీబి జబ్బు ఉన్న వారిని గుర్తించి క్రమంతప్పకుండా మందులు వాడేలా చూడాల న్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి,షుగర్,ఉన్నవారికి మందులు అందజేయా లన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదే విధంగా ప్రతి మంగళవారం,శుక్రవారం నాడు డ్రై డే పాటించాల న్నారు. అదేవిధంగా వేసవి కాలం లో వాడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామాలలో నిర్వహించాలని,ఓఆర్ఎస్ ద్రావణాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్ కృష్ణ,సుదర్శన్, ఆచార్యులు పద్మ,లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఉపేంద్ర, సిరి,ఝాన్సీ,సతీష్,సాయిశ్రీ,తరణి, సరిత,ఆశాలు పాల్గొన్నారు.

## తల్లి మరణాన్ని తట్టుకోలేక కొడుకు గుండెపోటుతో మృతి

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ ):** మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో కొన్ని రోజులుగా తల్లి గుడిసె భారతమ్మ అనారోగ్యం తో గురువారం ఉదయం మృతి చెందింది.బంధువులందరూ వచ్చారు ఆమె అంత్యక్రియలకు అన్ని సిద్ధం చేసి సాయంత్రం ఆమె దహన సంస్కారాలు పూర్తియైన తరువాత ఇంటికి వస్తున్నా క్రమంలో కొడుకు గుడిసె శీను (45)గుండెపోటుతో బంధువులు, గ్రామస్తులు, సన్నిహితులు అందరూ చూస్తుండగా కుప్పకూలి పడిపోవడంతో ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో అతను మరణించాడని తెలిసి కన్నీటి పర్యమయ్యారు.తల్లి చితి అరక ముందే కొడుకు మరణించడంతో ఎల్లంపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అతనికి భార్య ఒక కూతురు,కుమారుడు ఉన్నారని అతను సుతారి మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని ఇప్పుడు ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### భూ ఆక్రమణదారులపై

## చర్యలు తీసుకోవాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి జెనిగె రమేష్ డిమాండ్




**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జెనిగె రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూర్ బాబా కాలనీలో టీఎన్జీవో భవనం పక్కన బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తి 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులను నిర్మిస్తున్నారన్నారు. షాపుల నిర్మాణాన్ని ఆపాలని, ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు సిపిఐ నేతలు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. షాపుల నిర్మాణం చేస్తూనే ఉన్నారన్నారు. ఆక్రమణ నుంచి రోడ్డును విడిపించాలని, షాపుల నిర్మాణం ఆపాలని రెండు రోజులుగా ఆత్మకూర్ తాహసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న అధికారుల నుంచి స్పందన లేదన్నారు. బాధ్యులైన మున్సిపల్ కమిషనర్, టిపిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.పానగల్ మండలం తెల్లరాళ్లపల్లిలో క్రీడా ప్రాంగణం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసి, ఆస్థలంలోని చెట్లను నరికి వేశారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన పాలకులు ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రైవేటు వెంచర్లలో 10శాతం భూమిని గుడి, బడి, ఆఫీసు తదితర వాటి కోసం ఖాళీగా ఉంచుతారని, అలాంటి భూములను కూడా జిల్లాలో పలు చోట్ల కబ్జా చేసిన చర్యలు లేవన్నారు. జిల్లా వ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించాలని, వారి చెరనుంచి నుంచి ఆ భూములను విడిపించాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చిన్న కుర్మయ్య, పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ భవనంలో తాత్కాలికంగా శంకర్పల్లి పోలీస్ స్టేషన్

### డిసిపి శ్రీనివాస్



**చేవెళ్ల ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థలో ఉండటంతో తాత్కాలికంగా అంబేడ్కర్ భవనంలో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు.శంకర్ పల్లి బస్ స్టాప్ వెనకాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అంబేడ్కర్ భవనంలో శంకర్పల్లి పోలీస్ స్టేషన్ను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, ఈరోజు నుంచి అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు ఇక్కడే కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ ఎసిపీ వెంకటరమణ గౌడ్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, డిఐ సమరం రెడ్డి, మొకిలా సిఐ వీరబాబు గౌడ్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెన్యాలో సదస్సులో ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సంఘ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గల ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఫిబ్రవరి 24 నుండి 28 వరకు కెన్యాలోని మోంభాసా నగరంలో జరిగిన ఎన్ ఈ డి ఎస్ సి జనరల్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమునకు, అండర్స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కోపరేటివ్ అగ్రికల్చర్ సిస్టం, స్టడీ విజన్ కొరకు సంఘ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి వెళ్లారు. నెట్వర్క్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ కోపరేటివ్, ఎన్ఇడిఏసి, ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సహకారాన్ని, జ్ఞానాన్ని పంచు కోవడానికి ,సహకార రంగంలో ప్రభావతమైన వృద్ధిని



ప్రోత్సహించడానికి ముల్కనూర్ సంఘ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. వ్యవసాయంలో వినూత్న వ్యూహాలు, సభ్యుల ఓటింగ్‌లో తీసుకునే ప్రక్రియను పరిశీలించారు.



ఈ సమావేశంలో ఎన్సిడిసి మేనేజింగ్ డైరెక్టర్, ఎన్ఇడిఏసి చైర్మన్ సంతోష్ కుమార్ బన్సల్, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాన్ని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవద్దు..

### బిఆర్ఎస్ నాయకులకు మల్కాజిగిరి కార్పొరేటర్ సూచన

**అల్వాల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** అభివృద్ధిని అడ్డుకోవాలని టిఆర్ఎస్ నాయకులకు మల్కాజిగిరి కార్పొరేట్ శ్రావణ్ సూచన మల్కాజ్గిరి డివిజన్‌లో చెమట, రక్తం తో రూపాయి రూపాయి తో అభివృధి చేస్తుంటే బా.రా.సానాయకులు ఓర్వలేక పోతున్నారని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆరోపించారు. ఎదో రకంగా నలుగురితో ఫోటో దిగి సోషల్ మీడియా లో పెట్టుకోవడానికి ఉన్న తాపత్రయం మరొకటి లేదన్నారు.రూపాయి కూడ నిధులు తేలేక తాను అభివృధి చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాన్ని మానాలన్నారు. అధికారం లో వున్నప్పుడు కే. టీ. ఆర్ హామీ ఇచ్చినా రూపాయి పని చేయని నాయకులు ఇప్పుడు 60 లక్షల రూపాయలతో నాలా నిర్మిస్తుంటే ప్రజలను రెచ్చకొడుతూ ఒక వర్గాన్ని కొమ్ము కంకి కొమ్ముకాస్తున్నారన్నారు. పటేల్ నగర్ ముంపు కు గురి కాకుండా కోట్ల రూపాయలతో పనులు చేస్తుంటే అడ్డుకునే



టిఆర్ఎస్ నాయకులు బస్తీ ముంపుకు గురైతే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. మల్కాజిగిరి లో నాలా కబ్జాలు, ముంపు వారి హయంలో జరిగాయి అన్నారు.ఈ మేరకు సర్దార్ పటేల్ నగర్ లో అధికారులతో పాటు నాలాను కార్పొరేటర్ శ్రావణ్ పరిశీలించారు. అందరికి ఉపయోగ పడేలా నిపుణుల సలహాతో పనులు చేయాలని అధికారులకు సూచించారు.అవసరమానుకుంటే ఎన్ని నిధులు తేవడానికైనా సిద్దమని అన్నారు.ప్రజల సంతోషమే ముఖ్యమన్నారు, నాలా కడితే బతుకమ్మ ఆడుతారా అని ఒక వర్గం వారు కావాలని మహిళలను కించ పరచడం సరికాదన్నారు.నాలా కబ్జా పెట్టి బార్లు నడిపించే నాయకులు, నాలా కబ్జా చేసి అపార్ట్మెంట్లు కట్టిన టిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకోవడం సూచన ఏమన్నారు. పళ్ళు కేసులలో ఉన్న నాయకులు కేసులతో రక్తం తాగే వారు, రక్తం చిందించి అభివృధి చేస్తుంటే ఓర్వలేక పోతున్నారు. బా.రా.సా నాయకులు ఇటువంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఈ. ఈ లక్ష్మన్, డి. ఈ మహేష్, ఏ. ఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, సుబ్బారావు, సులోచన, సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, సూర్యప్రకాష్ మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాపుణ్య కార్యం..

- భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి
- ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం





**చేవెళ్ల,ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** అన్నదానం చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జాతరకు వచ్చే భక్తులకు చేవెళ్ల వాస్తవ్యులు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానం కు ఏది సరితూగదని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శ్రీమన్ రెడ్డి, శ్రీ నికేత్ రెడ్డి లను వారు ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక నాయకులతో, భక్తులతో కలిసి 'బాజీరావు' పద్ధతిలో భోజనం చేశారు. అనంతరం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు చేసే అవకాశం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి దైవ దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకే ప్రతి మహా శివరాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రం నిత్య జీవితంలో ఒక భాగం

### -పర్వేద ఉన్నత పాఠశాలలోఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**చేవెళ్ల ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** విజ్ఞాన శాస్త్రం మన జీవితంలో ఒక భాగం అని ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వేద ఉన్నత పాఠశాలలో క్విజ్ నాటకాలు, నృత్య ప్రదర్శన వంటి వివిద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ భారత సైంటిస్టులు ఆవిష్కరించిన అంశాలను తెలుసు కొని జ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.మవిజ్ఞాన శాస్త్రం మన జీవితంలో ఒక భాగని విజ్ఞాన శాస్త్రం లేకుండా మన





జీవితాన్ని విడదీయలేమని విజ్ఞాన శాస్త్రం ఆవశ్యకతను సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి కార్యక్రమం నిర్వహణలో వివరించారు. ప్రకృతికి అభివృద్ధికి మనం తోడ్పడితే ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అన్నారు. ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి ప్రకృతిని కాపాడనట్లైతే మనకొచ్చే అనర్థాలను నృత్య రూపకంగా వివరించారు. 9వ తరగతి విద్యార్థులచే విద్యార్థుల బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూపులను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్, బసవరాజ్, కవిత, కాంచన లక్ష్మి, రాజేందర్, నందు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ నిత్య జీవితానికి సైన్స్ ఎంతగానో దోహదం







**డాక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి.**

**టివిఆర్ విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు.**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్ ):** సమాజం అనగనకు మానవ నిత్య జీవితానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని డాక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి తెలిపారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా "నేషనల్ సైన్స్ డే" వేడుకలు నిర్వహించారు. పివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ టి వి ఆర్ చందు చందన మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, బచ్పన్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్ , బచ్పన్ ప్లే స్కూల్ సూరారం లలో సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. టి వంశీకృష్ణారెడ్డి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్ ప్రారంభిం చారు. సర్ సివి రామన్ నిర్వహించిన ప్రయోగాలకు( రామన్ ఎఫెక్ట్) నోబెల్ బహుమతి లభించిన ప్రత్యేక దినంను నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటారు.వేడుకలలో 5వ తరగతి విద్యార్థుల నుండి 9 వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ రకాల నమూనాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా వారిలోని ప్రతిభను వెలికి తీసిన సైన్స్ అధ్యాపక బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సైన్స్ డే వేడుకల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.. దీక్ష జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సురా రవి చంద్రారెడ్డి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టును పరిశీలించారు. నిత్య జీవితానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.విద్యార్థులు తయారుచేసిన నమూనాలు వాటి ప్రాముఖ్యతను తెలియజేసిన విద్యార్థులను పలువురు ప్రశంసించారు నూతన విద్యా విధానంతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందాన్నిపాఠశాల యాజమాన్యాన్ని సందర్శకులు కొనియాడారు.

ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన జ్ఞాపక బృందాన్ని, ప్రతిభను కనబరిచిన విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ దీప్తి రెడ్డి లు అభినందించారు.

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు



చేవెళ్ల ఫిబ్రవరి 28(నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్తు బ్యాంకెట్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫిసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్,ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**ధర్మారం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మేర సంఘం టైలర్ వృత్తిదారులను సన్మానిస్తూ స్థానిక సతీష్ టైలర్ షాప్ లో అలయన్స్ జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా "టైలర్స్ డే" వేడుకలు జరుపుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అమెరికా దేశంలో 1819లో జన్మించిన విలియమ్స్ హెూ అతి చిన్న వయసులో 1845లో కుట్టు మిషన్ ను రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితం ఇచ్చారు. ఇదే రోజున "ప్రపంచ దర్జీ కళా దినోత్సవం (టైలర్స్ డే)" జరుపుకుంటారు. ఈ సందర్భంగా మేర సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ జటగిరి శంకర దాసమయ్య దివ్య ఆశీస్సులతో టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ముఖ్యంగా మేర కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కులవృత్తిదారులను ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదు కోవాలని, అన్నారు.మిగతా కులాలకు మాదిరిగానే సంక్షేమ పథకాలు మాకులానికి కూడా వర్తింప చే యాలని కోరారు.దర్జీ అంటే ఒకప్పుడు దర్జాగా బతికేవాడు కానీ ఇప్పుడు రెడీమేడ్ రావడం వల్ల ఆ పరిస్థితి లేదు కాబట్టి బీసీ-డీ నుండి బీసీ-ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా 258జోన్‌చైర్మన్ ఎలగందుల అశోక్, సంఘం, క్లబ్‌అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, బొల్లం మల్లేశం, వేముండ్ల సుభాష్,పిఆర్ఓ,సంఘం కోశాధికారి కందుల సతీష్,క్లబ్ గౌరవసభ్యులు గుర్రం సత్యనారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, ఉపాధ్యక్షులు మామిడి శెట్టి చిన్న కొండయ్య, మామిడి శెట్టి తిరుపతి, మామిడి శెట్టి పెద్ద కొండయ్య, కందుల మల్లేష్, కొత్తకొండ నగేష్, కొత్తకొండ కిష్టయ్య, రాపర్తి గంగాధర్, ఓదెల శ్రీనివాస్, ఓదెల రమేష్, ఓదెల సంతోష్,, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు నింధితుడికి

# జీవిత ఖైదు.... 20వేల జరిమాన



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (నినాదంన్యూస్):** హత్య కేసులో నింధితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.20వేల జరిమాన విధిస్తూ భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. మండలంలోని కొయ్యలగూడెంకు చెందిన అయిటిపాముల రామాంజనేయులు 2022 సంవత్సరంలో ఒకరిని హత్య చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు విచారణ నిర్వహించారు. నింధితుడు హత్య చేసినట్లు రుజువు కావడంతో కోర్టు అతనికి జీవిత ఖైదీతోపాటు 20వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.

## విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం గాంధీభవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఏఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షినటరాజన్ కు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడు మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ



**మంథని టౌన్ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్ ):** నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు అమ్మ స్వచ్చం ద సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్ తెలిపారు. మార్చి 1న శనివారం రోజున మంథని పట్టణంలోని సీయోను చర్చిలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐదు రకాల శిక్షణ కార్యక్రమాలుకల్పిం చనున్నట్లు ఆయన తెలిపారు. సర్ఫ్ తయారు చేయడం, ఫినాయిల్, వాజ్లిన్, జండుబాం, సోప్ ఆయిల్ లాంటి ఐదు రకాల వస్తువులు తయారు చేయడం నేర్పించి వాటికి సంబంధించిన రా మెటీరియల్ ఎక్కడ దొరుకుతుందనె పూర్తి సమాచారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ, వివరాలకు 9440449386 సంప్రదించాలని అయన కోరారు.

# దర్జీ బతుకులో... దర్జా మాయం...

## జీవనోపాధి కోసం...పట్టణాలకు వలస.. కొరవడిన ప్రభుత్వ ప్రోత్సాహకం...

## టైలర్స్ డే పురస్కరించుకొని నినాదం అందిస్తున్న ప్రత్యేక కథనం



కోదాడ,(నినాదం న్యూస్): గ్రామాల్లో దర్జీ వృత్తికి ఆదరణ తగ్గడంతో ఉపాధి కోల్పోతున్నారు. గ్రామాల్లో వేళ్ళ మీద లెక్కపెట్టే సంఖ్యలో నేడు టైలర్లు ఉన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వ్యాపారం లేక ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. దశాబ్దకాలంగా గ్రామాల్లో దర్జీలు వృత్తిని వదిలేసి పట్టణాలు, నగరాలకు వలస వెళ్లి ఏదో ఒక పని చేసుకుని బతుకుతున్నారు. జీవనోపాధికి పొట్ట చేతబట్టుకుని వెళ్లక తప్పడం లేదు. నేటి ఆధునిక యుగంలో రెడీమేడ్ రంగానికి ప్రాధాన్యత ఏర్పడింది. యువతీ యువకులు రెడీమేడ్ డ్రెస్లకు అలవాటు పడడంతో టైలర్ వృత్తికి ఆదరణ కొరవడింది. దీంతో దర్జీల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది.

### దర్జీల వైపు చూసే నాధుడే కరువాయే...

ఏళ్ల తరబడి టైలరింగ్ వృత్తిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకున్నారు. వృత్తిలో ఎంతో నైపుణ్యాన్ని సాధించారు. ఒకప్పుడు "ఉపయోగించి దుస్తులను కట్టుకునే వారు. జర్మనీ దేశానికి చెందిన విలియం హౌవే తన భార్య దుస్తులు కుడుతున్నప్పుడు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశాడు. ఎలాగైనా కుట్టు మిషన్ను కనుగొనాలని 11 నెలల పాటు కృషి చేశాడు. చివరికి 1846, ఫిబ్రవరి 28న కుట్టుమిషన్ ను కనిపెట్టారు. నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా కుట్టు మిషన్లు వినియోగంలోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్ల దినోత్స వాన్ని జరుపుకుంటారు. ఒక టైలర్, మరో 10 మందికి శిక్షణ ఇచ్చి ఎంతో మంది టైలర్లను తయారు చేసి ఉపాధి అవకాశాలకు మార్గం చూపారు. పొద్దస్తమానం కష్టపడి పదో, పరక సంపాదించుకుని జీవిస్తున్న టైలర్లు నేడు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకుల ప్రోత్సాహం కొరవడంతో పట్టణాలకు వెళ్లలేక వయస్సుమీద పడిన వారు ఖాళీగా ఇళ్ల వద్దనే ఉంటున్నారు. రెడీమేడ్ డ్రెస్ దుకాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన రెడీమేడ్ దుస్తులు నేడు గ్రామాలకు విస్తరించడంతో దర్జీలకు పాలుపోని పరిస్థితి ఏర్పడింది. పిల్లలు, విద్యార్థులు, యువతీ యువకులతో పాటు వృద్ధులకు సరిపోను రెడీమేడ్ దుస్తులు దుకాణాల్లో అందుబాటులో ఉండడంతో దర్జీల వైపు చూసే నాధుడే కరువయ్యారు. దీంతో టైలర్లు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. కొంత కాలంగా మంచి రోజులు రాకపోతాయా అని ఎదురు చూసిన దర్జీలకు నిరాశే ఎదురవుతుంది. ఇదిలా ఉండగా దుస్తులు కుట్టేందుకు ఉపయోగించే మెటీరియల్ ధరలు కూడా పెరిగాయి. క్రమంలో వారిపై మరింత భారం పడుతుంది. దుస్తులు కుట్టినందుకు ధరలు పెంచడంతో రెడీమేడ్ దుస్తులే మంచిదంటూ టైలర్ల వద్దకు వెళ్లే వారి సంఖ్య మరింత తగ్గింది. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కొంత కాలం దర్జీలు కుట్టారు. ప్రస్తుతం యూనిఫామ్స్ కూడా తమ వద్ద కుట్టించడం లేదని వారు వాపోతున్నారు. పాఠశాలల నిర్వాహకులు యూనిఫామ్స్ కూడా వారే తెచ్చి విద్యార్థులకు అందజేస్తుండడంతో మరింత నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు దర్జీలు అద్దె భవనాల్లో టైలర్ షాప్ ను నిర్వహిస్తున్నారు. ఆదాయ మార్గాలు తగ్గడంతో అద్దె భవనాలను ఖాళీ చేసి ఇళ్లలోనే దుకాణాలను నిర్వహించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. రెడీమేడ్ రంగంలో పోటీ తట్టుకోలేకపోతున్నారు. ఒక వైపు కిరాయి

### సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

టైలర్ లక్ష్మాల వెంకటప్పయ్య, కిష్టాపురం గ్రామం, అనంతగిరి మండలం



గ్రామాల్లో దర్జీ వృత్తి అంతరించి పోతుంది. రెడీమేడ్ రంగంతో పోటీపడ లేకపోతున్నాం. ప్రభుత్వం ప్రవేశపెట్టి చేస్తున్న సంక్షేమ పథకాలు టైలర్లకు వర్తింపజేయాలి. 50 ఏళ్లు నిండిన టైలర్లందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం ప్రోత్సహించి దర్జీ వృత్తికి తిరిగి ఆదరణ కలిగేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో రాను రాను దర్జీ వృత్తిపై ఆధారపడిన వారికి ఇబ్బందులు తప్పవు. ఎంతో మంది దశాబ్దాలుగా టైలర్లుగా పనిచేస్తూ ఎదుగు బొదుగు క ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

భవనాల అదె లు చెల్లించలేక మరో వైపు విద్యుత్ చార్జీలు, మెటీరియల్ ధరలు పెరగడంతో దర్జీ వృత్తికి స్వస్తి పలికి వలస వెళ్లకు తప్పడం లేదు. ఏదో ఒక పని చేసుకుని పట్టణాలు, నగరాల్లో ఉంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏళ్ల తరబడి టైలర్ వృత్తిపై ఆధారపడిన వారికి సమస్యలు కూడా వెంబడిస్తున్నాయి. కంటి చూపు దెబ్బతినడంతో పాటు వెన్ను నొప్పి తదితర సమస్యలతో భాదపడుతున్నారు....

### ప్రభుత్వం నుండి కొరవడిని ప్రోత్సాహం...

ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కొరవడిందని పలువురు దర్జీలు అంటున్నారు.సంక్షేమ పథకాలు .టైలర్లకు వర్తించేలా చూడాలంటున్నారు. ఏళ్లు నిండిన వారికి పెన్షన్లు మంజురు చేయాలని కోరుతున్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకుల నుండి రుణ సౌకర్యం కల్పించి దర్జీ వృత్తిని ప్రోత్సహించాలంటున్నారు. పోటీతత్వం పెరగడంతో తట్టుకోవాలంటే టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో రానున్న – రోజుల్లో గ్రామాల్లో దర్జీ వృత్తి కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే గ్రామాల్లో పలు రకాల చేతి వృత్తులు కనుమరుగు అయిన పరిస్థితి తెలిసిందే. ఆధునిక యుగంలో 5 యంత్రాలను విరివిగా వాడడంతో పలు చేతి వృత్తులు అంతరించిపోయాయి. దర్జీ వృత్తిని కాపాడేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతైనా అవసరమని పలువురు దర్జీలు అంటున్నారు.

### రేట్లు పెంచారు అందుకే రెడీమేడ్ వైపు ..

ప్రస్తుతం క్లాత్ ధరలకు విపరీతంగా పెరిగాయని. దీంతో ఒక డ్రెస్ కుట్టించాలంటే సామాన్యుడికి అధిక భారం అవుతుందని అందుకే రెడీమేడ్ వైపు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారని కొంతమంది తమ వాదన వినిపిస్తున్నారు. గత ఐదు ఆరు సంవత్సరాలలోనే రేట్లు విపరీతంగా పెరిగాయని అంతకుముందు రేట్లు సామాన్యుడికి అందుబాటులో ఉండేవని, కానీ ప్రస్తుతం ధరలు పెరిగిన నేపథ్యంలో రెడీమేడ్ వైపు వెళ్లాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. కానీ కొంతమంది రెడీమేడ్ దుస్తుల కన్నా కుట్టించిన దుస్తులకే మన్నిక ఎక్కువగా ఉంటుందని మరి కొంతమంది పేర్కొంటున్నారు.

### శ్రీ శీలేశ్వర -సిద్దేశ్వర ఆలయంలో

# భక్తులకు మహా అన్నదానం

మంథని టౌన్ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర–సిద్దేశ్వర ఆలయంలో భక్తులకు లోకే కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలోశ్రీపార్వతి–పరమేశ్వరుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించిన మూడు రోజుల అనంతరం ఆలయ నిర్వాహకులైన లోకే కుటుంబ సభ్యులు భక్తులకు మహా అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగావారుఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈకార్యక్రమంలో లోకే రాధా కిషన్ రావు, కొమురవెల్లి విజయ్ కుమార్, వొడ్నాల శ్రీనివాస్, రావికంటి మనోహర్, కొమురవెల్లి జయన్న, రాజు, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ డే



**ధర్మారం ఫిబ్రవరి 28 ( నినాదం న్యూస్)** మండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం కే.వసంత తెలిపారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసిఘనంగా నివాళులర్పించారు. శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ నుకనుగొని భౌతిక శాస్త్రంలో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని సాధించారని హెచ్ఎం కొనియాడారు. భారత ఖ్యాతిని నలువైపులా విస్తరించారన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏటా ఫిబ్రవరి 28 న సైన్స్ దినోత్సవం జరుపుకుని విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు రేన్ వాటర్ హార్వెస్టింగ్, లేయర్స్ ఆఫ్ సాయిల్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రయాన్ 3 మొదలైన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులకు స్పీచ్ కాంపిటేషన్, రంగోలి, పుస్తక ప్రదర్శన, సైన్స్ క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. సైన్స్ టీచర్లు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. విద్యార్థులను జూనియర్ సైంటిస్టులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం కే.వసంత మాట్లాడుతూ సైన్స్ డే జరుపుకోవడం వలన విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవాటు చేసుకుని సైంటిస్టులుగా ఎదగా లనే లక్ష్యం ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు వి.అనురాధ, వసంత, శ్రీవిద్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ రవిసింగ్

**మంథని ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ రవిసింగ్ వైద్య సిబ్బందికి సూచించారు. ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అం దుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రజలు వేసవి కాలంలో డీహైడ్రేషన్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయాలని సూచించారు. ఆయ న వెంట మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, యుడిసి మిట్టె శ్రీను, ఎఎన్ఎంలు ఉన్నారు.

# దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకే సైన్స్ ఎక్స్పో

## ప్రిన్సిపల్ మమత రెడ్డి...

## శ్రీ చైతన్య పాఠశాలలో అలరించిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత నైపుణ్యా న్ని వెలికి తీయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని శ్రీచైతన్యపాఠశాల ప్రిన్సిపాల్ మమత రెడ్డి స్పష్టం చేశారు. శుక్ర వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ పురస్క రించుకొని వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెమిస్ట్రీ అధ్యాపకురాలు మధులత,నిర్మల, ప్రిన్సిపాల్ మమతరెడ్డి హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ప్రదర్శనను ఎంతో ఓపికగా విని విద్యార్థులు అం దరినీ ప్రశంసించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్య తను బయటకు తీయాలని ఉద్దేశంతో ఈ కార్యక్ర మమును ప్రతి సంవత్సరం నిర్వహించు కుంటా మని



అని అన్నారు. అలాగే గొప్ప శాస్త్రవేత్త లుగా ఎదగాలని విద్యార్థులని ఆశీర్వదించారు. అత్యు త్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి సహకరిం చిన విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, కరీంనగర్ జోన్ ఏజీఎం ఎం రాజు, డివిజన్ మేనేజర్ సదా శివరెడ్డి,కోఆర్డినేటర్ ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో



అకడమిక్ డిన్ కుమార్, ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి మానస, ఔట్సోర్సింగ్ ఇన్చార్జి రంజిత్, తోపాటు ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రినిటి పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**చౌటుప్పల్,ఫిబ్రవరి 28(నినాదంన్యూస్):** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ భారతదేశంలో సైన్స్ విభాగంలో మొట్టమొదట నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సివి రామన్ అని అన్నారు. భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి అతని పేరు మీద ఫిబ్రవరి 28 రోజున సైన్స్ దినోత్సవం ప్రకటించిందని అన్నారు.



సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సైన్స్ విభాగంలో వివిధ ప్రయోగాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన, హెడ్ కానిస్టేబుల్ గుండు నాగభూషణంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి, ఆయన సతీమణి పద్మకు గృహొపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు.



సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఏదేని సమస్య ఉంటే రిటైర్డ్ ఉద్యోగులు తనను సంప్రదించాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఆంధ్రరాష్ట్ర తొలిశాసన సభాపతి వెంకటరామయ్య

## నల్లపాటి జయంతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట సమీపంలోని జొన్నలగడ్డ గ్రామంలో అంకమ్మ, కోటమ్మ దంపతులకు 1901, మార్చి 1న ఆయన జన్మించారు. నరసరావుపేటలో ఎస్ ఎస్ యల్ సి, గుంటూరులో ఇంటర్ పూర్తి చేశారు. మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో బిఏ పట్టభద్రుడయ్యారు. వినుకొండ రెవెన్యూ ఆఫీసులో గుమాస్తాగా చేరి బ్రిటిష్ వారి కొలువులో ఇమడలేక ఉద్యోగం వదిలివేశారు. తిరిగి మద్రాసు వెళ్ళి న్యాయశాస్త్రం అభ్యసించి న్యాయవాది అయ్యారు. గుంటూరులో న్యాయవాది అన్నవరాజు సీతాపతిరావు వద్ద సహాయకునిగా కొంతకాలం పనిచేసి 1928లో నరసరావుపేటలో న్యాయ వాదిగా కొనసాగారు. పల్నాడు ప్రాంతంలో న్యాయవాదిగా కీర్తిప్రతిష్టలను పొందారు. 1932లో వెంకటరామయ్య తాలూకా బోర్డు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ మెంబరుగా నియమితులై విద్యావ్యాప్తికి కృషి చేశారు. 1952లో నరసరావుపేట నియోజకవర్గం నుండి కాసు వెంగళరెడ్డిపై పోటీ చేసి శాసనసభ్యునిగా గెలిచారు. 1953 అక్టోబరు 1న స్పీకర్ పదవికి ఎన్నిక జరగగా కండవల్లి కృషారావుపై వెంకటరామయ్య గెలుపొందారు. 1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడి ప్రకాశం ముఖ్యమంత్రిగా ఎన్నుకొన బడగా, 1953 నవంబరు 23న వెంకటరామయ్య సభాపతిగా ఎన్నికయ్యారు. వెంకటరామయ్య గెలుపును ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు ప్రతిషాత్మకంగా భావించారు. తొలి శాసనసభ స్పీకర్ గా వెంకటరామయ్య చరిత్రలో నిలిచి పోయారు. 25 సంవత్సరాలు న్యాయవాద వృత్తిలో కొనసాగిన వెంకట రామయ్య శాసనసభను కూడా న్యాయబద్ధంగా నడిపారు. శాసనసభను నిబంధనల మేరకు సజావుగా నడిపించి అన్ని పార్టీల వారి అభిమానాన్ని చూరగొన్నారు. 1955లో కరణం రంగారావుపై ఐక్య కాంగ్రెస్ అభ్యర్థిగా, శాసనసభ్యునిగా గెలిచారు. 1962లో రాజకీయాల నుండి వైదొలగి 1978వరకు న్యాయవాది వృత్తిలో కొనసాగారు. 1983 జూన్ 28న నరసరావుపేటలో కన్నుమూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
**9440595494**